క్లుప్తంగా

మూడు నెలల్లో కులగణన పూర్తిచేయాలి

ఐనవోలు : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన, జనగణన గ్రామాలను యూనిట్‌గా తీసుకుని మూడు నెలల్లో పూర్తిచేయాలని మండలంలోని నందనం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉల్లెంగల యాదగిరి శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే చేసి ఒరిజినల్ సర్వేను బయటపెట్టలేదని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రం చేయబోతున్న సర్వే ఖచ్చితత్వంతో ఉండే విధంగా చర్యలు తీసుకుని, సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

'భూ భారతి' పైలట్ ప్రాజెక్టుగా నడికూడ

నడికూడ : హనుమకొండ జిల్లా నుంచి భూ భారతి పోర్టల్ పైలట్ ప్రాజెక్ట్‌గా నడికూడ మండలం ఎంపికైనట్లు తహసీల్దార్ నాగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మే 5 నుంచి మండలంలో భూ భారతి సేవలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మే 5న చౌటుపర్తి, ధర్మారం, 6న ముస్త్యాలపల్లి, సర్వాపూర్, 7న పులిగిల్ల, కౌకొండ, 8న చర్లపల్లి, నడికూడ, 9న నార్లాపూర్, రాయపర్తి, 10న వరికోల్, కంఠాత్మకూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అగ్నికి ఆహుతైన తాటివనం



శాయంపేట : మండలంలోని తహరాపూర్ శివారులో గల తాళ్ల చెరువు సమీపంలో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో దాదాపు 30 తాటిచెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో తాటిచెట్లపై ఉన్న గీత కార్మికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మంటలు ఆరకపోడంతో ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ చేరుకున్నప్పటికీ తాటివనానికి వచ్చేదుకు దారిలేకపోవడంతో ఫలితం లేకుండా పోయింది. అయితే పక్కనే ఉన్న పొలాల్లో ధాన్యం ఆరబోసి ఉందని మంటలు వ్యాపించి ధాన్యం దగ్ధమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందారు.

బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గంలోని సంఘటన సంరచనా పర్వ్‌లో భాగంగా బీజేపీ జిల్లా ప్రభారి ఉప్పరి రమేశ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సూచనతో స్థానిక పట్టణ కమిటీని పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ శనివారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులుగా ఠాకూర్ విజయ్‌సింగ్, కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్‌కుమార్, కార్యదర్శులుగా చేను నరేశ్, సామల ప్రవీణ్‌కుమార్, మాసు శివకుమార్, పులిపాక అశోక్, కోశాధికారిగా తౌటం నిశాంత్‌లను నియమించారు.

మండల కార్యవర్గం..

దుగ్గొండి : బీజేపీ మండల కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పొగాకు విఘ్నేశ్, మాదం కల్పన, యాదగిరి నవీన్, సకినాల నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా చిరంజీవి, కొండపాక మధు, కార్యదర్శులుగా దూలం సుధ, కడివెండి లింగాచారి, కొత్తూరి ప్రభాకర్, ఇజ్జగిరి వేణుమాధవ్, కోశాధికారిగా జంగం కావ్య, సభ్యులుగా బూర్ల రమేశ్, కక్కెర్ల నాగరాజు, కందకట్ల శ్రీనివాస్, వాడికారి రాజేశ్వర్, గీసపాక చిరంజీవి, అల్లాపురం రవి, పొన్నం వినయ్, గోపతి రాజు, వాడికారి రాజేశ్, కుక్కముడి రమణ, గుండెబోయిన రాజబాబు, శ్రీరామోజు గురుమూర్తి, ఈర సందీప్, జంపాల అఖిల్, బండారి రాజ్‌కుమార్, ఈర్ల రాజు, గొర్రె నర్సింహరాములు, వాసం శంకర్, హింగే రాజేందర్, అనగోని క్రాంతి, తిమ్మాపురం శ్రీను ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అభినందించారు.

మున్నూరుకాపు సంఘం..


గై రాజు


సుమన్

దుగ్గొండి : మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గై రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస సుమన్, ఉపాధ్యక్షుడిగా శంకేసి మణి, కోశాధికారిగా బట్టు బక్కయ్య, సభ్యులుగా తొగరు ప్రవీణ్, తొగరు రవి, శంకేసి స్వామి, కామిశెట్టి రవి, బట్టు నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కుల పెద్దలు తొగరు వెంకటేశ్వర్లు, కూస రమేశ్, కామిశెట్టి ప్రశాంత్, శంకేసి రమేశ్, కొమ్ము లక్ష్మయ్య, సాంబరాజు భిక్షపతి, రాముతో పాటు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

- సేకరించిన చెత్తను కాలుస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు


చెత్తను కాలుస్తుండడంతో వెలువడుతున్న పొగ (ఫైల్)

నడికూడ : పల్లెల్లో స్వచ్ఛత పాటించి, గ్రామాల్లో సేకరించిన చెత్త నుంచి సేంద్రియ ఎరువును తయారు చేయాలనే లక్ష్యంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేసింది. ఇంటింటా చెత్త సేకరించి సేంద్రియ ఎరువును తయారు చేసి రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం చేకూరాలనే ఉద్దేశ్యంతో డంపింగ్‌యార్డుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి, పొడి చెత్తను డంపింగ్ యార్డు వద్ద ప్లాట్‌ఫాంపై పోసి ప్లాస్టిక్, గాజు తదితర ఆరు రకాలుగా వేరు చేయాల్సి ఉన్నా.. అధికారుల పర్యవేక్షణ కొరవడి సేకరించిన చెత్తకు గ్రామపంచాయతీ సిబ్బంది నిప్పుపెడుతున్నారు. దీంతో విషవాయువులు విడుదల అవుతూ ప్రజలు అనారోగ్య బారిన పడడంతో పాటు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డులను వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జిల్లాస్థాయి ఉన్నత అధికారులు నెలలో ఒకటి, రెండుసార్లు తనిఖీ చేయాలని కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి స్వచ్ఛమైన సేంద్రియ ఎరువుల కార్ఖానలుగా తీర్చిదిద్ది రైతులకు, పంట పొలాలకు చేదోడుగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

స్వచ్ఛమైన గ్రామాలుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం లక్షల రూపాయిలు ఖర్చు చేసి డంపింగ్ యార్డ్, సేంద్రియ ఎరువులను తయారు చేసే షెడ్‌లను నిర్మించింది. కానీ అధికారులు నిర్లక్ష్యంతో తడి, పొడి చెత్త సేకరణలో విఫలమవుతున్నారు. చెత్తను కాలుస్తూ చేతులు దులుపుకొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు దృష్టి సారించాలి.



– ఎరుకల దివాకర్, బీజేపీ మండలాధ్యక్షుడు

ప్రశాంతంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

- భక్తుల కోలాహలం


చండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీశివ మార్కండేయ ఆలయంలో శ్రీఏకాదశ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం నాల్గోవ రోజు వైభవంగా ముగిసాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేశ్ ఆత్రేయ శర్మ, దుర్గాసాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్ శర్మ, సాయి రాజేశ్‌శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ షష్టి సుదర్శన హోమం, చండీ హోమం, పూర్ణాహుతి, ధ్వజారోహనం, చక్రస్నానం కార్యక్రమాలను కనులపండువగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్ దంపతులు పండిత సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాశ్, బాసాని విశ్వప్రకాశ్, బాసాని జయప్రకాశ్, ఆలయ అర్చకులు మార్త రాజ్‌కుమార్, తాటి రమేశ్, చిందం కర్ణాకర్, భక్తులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ సురేశ్


విలేకరులతో మాట్లాడుతున్న మాదాసి సురేశ్

కమలాపూర్ : మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని గూనిపర్తిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేనిలో బేడబుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్‌కుమార్ ఆంజనేయస్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్యసమాజం తలదించుకునేలా కాళ్లు, చేతులు కట్టేసి, బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమన్నారు. ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృత్యంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు మోరె ఐలయ్య, సుభాష్, ముత్యాల వెంకటేశ్, గిన్నారపు బాబు, మోరె జయ, సౌందర్య, శ్రీలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు ఇప్పించాలంటూ ఫ్లెక్సీల ఏర్పాటు


ఫ్లెక్సీతో నిరసన వ్యక్తం చేస్తున్న సందీప్‌రెడ్డి

శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ భర్త పోతు రమణారెడ్డి నుంచి తనకు డబ్బులు ఇప్పించాలంటూ అదే గ్రామానికి చెందిన మూలగుండ్ల సందీప్‌రెడ్డి శనివారం ప్రగతి సింగారంతో పాటు వివిధ గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ పోతు రమణారెడ్డి రూ.12లక్షల 80వేలు తన నుంచి అప్పుగా తీసుకున్నట్లు చెప్పారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులతో ఇల్లు నిర్మించుకున్నాడని, కాంట్రాక్టుల పనుల కోసం ఐరన్ షాపులో రూ. 5లక్షల 80వేల విలువచేసే సిమెంట్, ఐరన్ తీసుకుని ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదని వాపోయాడు. రమణారెడ్డికి ఇతరుల దగ్గర అప్పు ఇప్పించానని, భార్యకు చెప్పవద్దని రమణారెడ్డి బతిమిలాడినట్లు తెలిపారు. డబ్బు అడిగితే పెద్దస్థాయి అధికారులు, లీడర్లు తెలుసని, డబ్బు ఇవ్వనని ఏం చేసుకుంటావో చేసుకో అంటూ దబాయిస్తున్నాడని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- సిటిజన్ ఫోరం కన్వీనర్ విద్యాసాగర్


మాట్లాడుతున్న విద్యాసాగర్

పరకాల : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పరకాల సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. పట్టణంలో ఐడియల్ సొసైటీ ఆధ్వర్యంలో 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవడం వలనే నేటి యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. యువతీ, యువకులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐడియల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పొగాకుల రాధాకృష్ణ, గొట్టిముక్కుల రవి, లక్ష్మణ్, కంప్యూటర్ బోధకుడు బి.అనుదీప్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా శిక్షణ

- ఎంఈఓ సారయ్య


మాట్లాడుతున్న ఎంఈఓ సారయ్య

నర్సంపేట : విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక (జేవీవీ) సైన్స్‌కు సంబంధించిన అనేక అంశాల్లో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తోందని ఎంఈఓ కొర్ర సారయ్య తెలిపారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సమ్మర్ క్యాంపును ఎంఈఓ సారయ్య శనివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న జిజ్ఞాసను వెలికితీసి అహ్లాద భరిత వాతావరణంలో వివిధ కళలను అందించడానికి వేదిక నిత్యం కృషి చేస్తోందనానరు. మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృధా కాకుండా ఆటపాటలతో కూడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ఇతర కళారూపాలను అందించడం అభినందనీయమని తెలిపారు. వేదిక జనరల్ సెక్రటరీ గుగులోతు సుధాకర్ రోజు వారి షెడ్యూల్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడు పెండెం భాస్కర్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన మూడు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయని తెలిపారు. తరగతులను వినియోగించుకోవాలని కోరారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఈసంపెల్లి బాబు

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాబు

నర్సంపేట : ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని కార్యాలయంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి బాబు హాజరై మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చిందని ఆందోళన వెలిబుచ్చారు. అందుకు అనుగుణంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, హక్కులను రక్షించుకునేందుకు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో వ్యకాస జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, నాయకులు హన్మకొండ శ్రీధర్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర కొమురయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి శనివారం పరామర్శించారు. తొలుత కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యంతోపాటు ఆయిల్ క్యాన్, సరుకులు అందజేశారు. కొమురయ్య, యాకయ్య, ఎల్లస్వామి, రాము, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

విమర్శలను తిప్పికొట్టాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హసన్‌పర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య సూచించారు. సోషల్ మీడియా వేదికగా ధీటైన సమాధానం చెప్పాలని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నగరంలోని సీఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే కార్యకర్తలు మరింతగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత తనదేనన్నారు. అయితే, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మానం చేసి అభ్యర్థిని సూచించాలని కోరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా పీసీసీ పరిశీలకులు అమీర్ అలీఖాన్, రవిచంద్ర, పీసీసీ పరిశీలకులు కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, మక్బూద్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి సువర్ణ, పీసీసీ సభ్యుడు వరద రాజేశ్వర్‌రావు, నమిండ్ల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

వర్ధన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోషయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ 2025–26 నోటిఫికేషన్ ఈనెల 2న వెలువడిందని పేర్కొన్నారు. మొదటి దశలో 3 నుంచి 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ఉంటుందని తెలిపారు. అలాగే ఈనెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చని వివరించారు. మండలానికి చెందిన ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. దోస్త్ సేవలకు సంబంధించి సందేహాలుంటే సెల్ నంబర్ 8106056196లో సంప్రదించాలని సూచించారు.

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రమణాచారి తన కుమార్తెను పరీక్ష రాయించేందుకు బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు బైక్‌పై తీసుకెళ్తున్నాడు. ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన నాగరాజు బైక్‌పై వెళ్తుండగా ఆ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సింగారం గ్రామానికి చెందిన నాగరాజు తీవ్ర గాయాలు కాగా, రమణాచారి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. పోలీసు సిబ్బంది యూసుఫ్, సాయికుమార్ వివరాలు సేకరించి క్షతగాత్రులను 108 వాహనంలో ఎంజీఎంకు తరలించారు.

భజన మండలికి ప్రథమ బహుమతి



ఖానాపురం : ముచ్చింతల్‌లోని త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఈనెల 2న నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి భజన పోటీల్లో మండలంలోని బుధరావుపేటకు చెందిన భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ భజన మండలికి ప్రథమ బహుమతి లభించింది. దీంతో వారికి నిర్వాహకులు రూ.10 వేల నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. భజన మండలి సభ్యులను గ్రామస్తులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో భజన మండలి బాధ్యులు పిచ్చిరెడ్డి, రాఘవాచారి, రమేశ్, మంజుల, గంగా భవాని, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు


ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

కమలాపూర్ : మండల కేంద్రంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పబ్బు ఎల్లాగౌడ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రేణుకా ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 4న (ఆదివారం) ఉదయం 8 గంటలకు పోచమ్మ బోనాలు, 5న (సోమవారం) ఉదయం 7 గంటలకు రేణుకా ఎల్లమ్మ తల్లికి అభిషేకం, 9 గంటలకు జోగు తిరుగుట, 6న (మంగళవారం) సాయంత్రం 5 గంటలకు పనగట్ల నుంచి డప్పుచప్పుళ్ల నడుమ ఇంటికో బోనం చొప్పున శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలతో ఎల్లమ్మ దేవాలయానికి తరలివెళ్లి ఎల్లమ్మ తల్లికి బోనాలు, నైవేద్యాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘ కార్యవర్గం, డైరెక్టర్లు జక్కు ప్రభాకర్, పచ్చిమట్ల రాజేశ్‌బాబు, కూనూరు సమ్మయ్య, పెరుమాండ్ల భూపాల్, బాలసాని రవి, మండ రాజు, పబ్బు సది, జేరుపోతుల పుల్లయ్య, కారోబార్ పబ్బు కుమారస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

'లెప్రసీ' నివారణపై అవగాహన


తెల్ల మచ్చలను పరిశీలిస్తున్న జిల్లా ఆరోగ్య విద్య అధికారి శ్రీనివాస్

నడికూడ : మండల కేంద్రంతో పాటు చర్లపల్లి గ్రామంలో శనివారం జిల్లా ఆరోగ్య విద్య అధికారి శ్రీనివాస్ పర్యటించారు. గత నెలలో ఆశ కార్యకర్తలు చేపట్టిన సస్పెక్ట్ లెప్రసీ కేసులు, తెల్ల మచ్చల వ్యాధి బారిన పడిన వారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెల్లమచ్చలు రాగి వర్ణం, స్పర్శ కోల్పోవడం, తెల్ల మచ్చలపై వెంట్రుకలు రాలిపోయి ఉండడం, గిచ్చితే నొప్పి లేకుంటే అనుమానాస్పద లెప్రసీ వ్యాధిగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఏఎన్ఎం, ఆశ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి



జాబ్ మేళాను ప్రారంభిస్తున్న బుచ్చిరెడ్డి

శాయంపేట : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో నాలుగు నెలలు వివిధ రంగాల్లో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 50 మంది నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకున్నట్లు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చక్రపాణి, రవి, కృష్ణమూర్తి, భాస్కర్, వినుకొండ శంకరాచారి, రంగుబాబు, రాజు, కట్టయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

మండల కమిటీ నియామకం

ఐనవోలు : బీజేపీ వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో సంఘటన సంరచనా పర్వ్‌లో భాగంగా 34 మందితో మండల కమిటీని నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ శనివారం తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా గూబ దేవేందర్ (కక్కిరాలపల్లి), నరిగ రాజేశ్ (ఐనవోలు), తాటికాయల ఆనందం (ఉడుతగూడెం), కల్లెపు విజయ్ (పంథిని), ప్రధాన కార్యదర్శులుగా పొన్నాల రాజు (ఒంటిమామిడిపల్లి), మద్ది రవితేజ (వనమాల కనపర్తి), కార్యదర్శులుగా ఆడెపు విక్రమ్ (ఒంటిమామిడిపల్లి), అనంతుల బిందుశ్రీ (పున్నేలు), కట్కూరి కుమారస్వామి (నర్సింహులగూడెం), ముంజం మనీలా (పంథిని), కోశాధికారిగా రేణుక (వనమాల కనపర్తి) నియమించారు.